
కథ

# గుండె పగిలిన చప్పుడు

శ్రీచరణ్ మిత్ర



గోడ గడియారం చప్పుడు చేయగానే టైం చూశాడు మధుసూదనం. గడియారం తన పని తాను చేసుకుపోతూ పదకొండు సార్లు మోగింది.

‘ఇంకా పదకొండేనా?’ అనుకుంటూ అసహనంగా కొయ్య కుర్చీ మీద ఇబ్బందిగా కదిలేడు. ఫేనుగాలికి టేబుల్‌పై పేపర్లు తన మనసులాగే వెయిట్ కింద విలవిల్లాడుతున్నాయి.

కాస్త దూరంగా ఒక ముసలాయన లైబ్రరీ అంటేనే విశ్రాంతి మందిరం అన్నట్లుగా ఎదురుగా ఏదో పుస్తకాన్నేసుకొని ఎంచక్కా నిదురపోతున్నాడు.

వారపత్రికల్లో సినీతారల అందాల్ని ఆస్వాదిస్తూ.. 'అవకాశం దొరికితే అందులో తనకు నచ్చిన సినిమాతార పేజీని చింపుకుపోదాం' అన్నట్టుగా ఒక యువకుడు అస్తమానం తన కేసి, పుస్తకం కేసి చూస్తూ అవస్థలు పడుతున్న ఒక యువకుడిని చూసి జాలిపడాలో, కోప్పడాలో అర్థంకాక ఆ అబ్బాయిని పరిశీలించి చూడడంతోనే పదకొండు దాటిపోయిందనే విషయం జ్ఞప్తికి వచ్చి, మరేదైనా పని చేద్దాం అన్నట్టుగా డెస్క్ తీశాడు.

పనేముంటుంది?

నిన్నటి పాత పత్రికలు ఫక్కున నవ్వాయి. 'తమ పని నిన్నటితోనే అయిపోయింది. నీ పని నిరంతరం కొనసాగుతూనే వుంటుందిరా' అన్నట్టుగా వెక్కిరించినట్లు అయింది మధుసూదనానికి. నిజమే తన బ్రతుక్కి అర్థమేముంది? పేరుకు లైబ్రేరియన్ అన్న హోదాయే కానీ ఆ నిద్రపోతున్న ముసలాడి పెన్షన్‌లో కనీసం నాలుగో వంతు కూడా అందుకోలేని జీతంతో జీవితం నిస్సారమయిపోయింది. ప్రైవేటు లైబ్రరీలో తన నాలుగంకెల జీతానికి ముందు ఒక అంకెను దాటి అక్కడే నిలబడిపోయింది. అందుకే అంత అసంతృప్తి మధుసూదనానికి.

లైబ్రరీలో వుంటే అన్ని పుస్తకాలు చక్కగా చదువుకోవచ్చు. మంచి, మంచి సబ్జెక్టుతో చక్కని కథలు రాసుకోవచ్చు అనే ఒకప్పటి తన పాడు ఆలోచనలు, తన అసమర్థపు జీవితానికి ఆనవాలుగా మిగిలిపోయి-పుస్తకాలను చూస్తేనే పిచ్చి పట్టేటట్లుగా వుంది మధుసూదనానికి.

గ్రంథాలయానికి కావలసిన ఈ నిశ్శబ్దం తన బ్రతుకును ఛిద్రం చేస్తున్న భయంకర యమపాశంగా వుంటుందతనికి.

అసలు గ్రంథాలయానికి వచ్చిన వారంతా కుప్పలుగా మిగిలిపోతున్న తమకాలాన్ని ఎలా కరిగించాలో తెలియక ఆ కాగితాలను తిరగేస్తుంటారు.

ఆర్‌ఆర్‌బి లెక్కలతో కుస్తీ పడుతూ కొంత మంది, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఎక్కడైనా తమ అదృష్టాన్ని వెతుక్కోవాలని మరికొంత మంది, సినిమా పత్రికల్లో తమ అభిమాన నటీనటుల అందచందాలను, వారి అభివృద్ధిని చూసి ఏదో సంతృప్తి పొందుతూ ఇంకొంత మంది దిన పత్రికల్లో రోజుకో విచిత్ర వార్తలు, రాజకీయ విన్యాసాల నాటకాలను సీరియస్‌గా చదివేస్తూ తామేదో సత్యాన్ని తెలుసుకునే జిజ్ఞాసుల్లా పోజుకొడుతూ లైబ్రరీ కుర్చీలకు జిడ్డులా అంటుకుపోయేవారే కాని నిజానికి వారికి ఏ విషయం మీద ఆసక్తి వుండదు. విజ్ఞానం నేర్పిన విజ్ఞత వుండదు. వారికి లైబ్రరీ జస్ట్ టైం పాస్ అంతే.

ఎదురుగా వున్న సరస్వతి దేవి ఫోటో వైపు చూశాడు మధుసూదనం. జాగృతం కాని జగత్తును జాలిగా చూస్తూ.. తన అసలు స్వరూపమైన సాహిత్యం వైపు, పుస్తకాల వైపు, పత్రికలవైపు ఎవరైనా వస్తారేమోనని వీణ వాయించడం మానేసి ఎదురు చూస్తున్నట్లుగా వుంది.

గ్రంథాలయానికి వచ్చేవారిలో సాహిత్యం చదివేపాఠకులే లేరు ఇప్పుడు. వాటిని సృజియించే రచయితలు కూడా రాకపోవడం మరీ విచిత్రం?

ఆ వచ్చే ఒకటి అరా రచయితలు ఫలానా పత్రికలో నా ఉత్తరం పడింది చూశారా? అనే వారు కొందరయితే, నలుగురైదుగురు పాల్గొన్న సాహితీ సభలో నాల్గవ వ్యక్తిగా నా ఫొటో పత్రికలో వచ్చిందా అనే బాపతు ఇంకొందరు.

అప్పుడెప్పుడో మహారచయితలంతా తమ సారస్వత చర్చలలో గ్రంథాలయాలను రసప్లావితం చేసేవారట. సామాన్య పాఠకులు వారి వారి పేర్లు చెప్పుకుని ఆనందించేవారట. ఇప్పటి రచయితలు కేవలం తమ కథలు అచ్చయిన పుస్తకావిష్కరణ సభల్లోనే దర్శనమిస్తూ తరువాత ఊరంతా మనదే అంటూ ఇతరత్రా వ్యాపకాల మీద పడిపోయారు.

''జూన్ రెండోవారం ఎంప్లాయిమెంట్ న్యూస్ ఉందాండీ'' అంటూ ఎవరో అతని ఆలోచనలను భగ్నం చేయడంతో పేపర్సు సెక్షన్ తాళాలు వాడికి ఇచ్చి 'లోపలుంది తగలడు' అని మనసులో అనుకొని 'పొద్దే ఈ పూటకి తనతో మాట్లాడిన మూడో వ్యక్తి ఇతనే' అనుకున్నాడు మధుసూదనం. పాపం వాళ్లంతా లైబ్రరీ నియమాల్లో మొదటి నిబంధనైన నిశ్శబ్దాన్ని చక్కగానే పాటిస్తున్నారు కానీ. ఆ నిశ్శబ్దమే తనకు అసహనాన్ని కలిగిస్తోంది.

తాను రచయితగా అప్పుడప్పుడే ఎదుగుతున్న రోజుల్లో సాటి వర్ధమాన రచయితల్తో ఎన్నెన్ని సంభాషణలు ఎన్ని చర్చలు గంటలు గంటలుగా సాగిపోతున్న ఆ చర్చలకు అంతం వుండేది కాదు అయినా అదొక తీరని దాహం.

వర్తమాన సాహిత్యం అందుబాటులో వుండాలని మనిషొక పత్రిక కొని వాయిదాల పద్ధతిలో చదివేసి అందులో తమ అచ్చయిన రచనలనను చూసుకుంటూ అంతులేని ఆనందం పొందిన ఆ క్షణాలు, ఆ రోజులు ఇప్పుడేవి?

'పోస్ట్' అన్న కేకవిని ఉలిక్కిపడి, పోస్ట్‌మాన్ టేబిల్‌పై విసిరేసిన కార్డును నిర్లిప్తంగా అందుకున్నాడు మధుసూదనం. చదవకపోయినా చూడగానే నీరసం వచ్చేసే కార్డు అది. 'గడిచిన ఏ ఆర్నెల్ల కాలంలోనో ఫలానా పత్రికలో నా హైకూ ఒకటి అచ్చయింది. దాన్ని జాగ్రత్తగా కట్ చేసి నాకు పంపించండి' అనేదే ఆ సందేశం. నాలుగైదు లైన్ల ఆ హైటెక్ కవిత(హైకూ) కోసం కనీసం తను ఆర్నెల్ల పత్రికలను వెతకాలి తప్పదు.

తన మిగిలిన సాహిత్య మిత్రుల సందేశాల ఉత్తరాలు, కాదు కాదు కార్డు ముక్కల సందేశాలూ ఇవే, ఇలాంటివే...

వాళ్లకి పత్రికల నుంచి పారితోషికం అందుకున్నప్పుడే ఆ పత్రికను చూస్తారు అనడం కంటే తమ రచనను మాత్రమే చూస్తారు అనడం సబబుగా వుంటుంది. అదీ మాలాంటి గ్రంథాలయాల్లో ఇలా జవసత్వాలు ఉడిగిపోయి జఢత్వం నింపేస్తున్న ఈ గ్రంథాలయం నిశ్శబ్దాన్ని వీడి, తనకు ఎక్కువగా మాట్లాడాలనిపిస్తోంది. తనవి తీరా మాట్లాడాలని



ఎదురుగా వున్న సరస్వతి దేవి ఫోటో వైపు చూశాడు మధుసూదనం. జాగృతం కాని జగత్తును జాలిగా చూస్తూ.. తన అసలు స్వరూపమైన సాహిత్యం వైపు, పుస్తకాల వైపు, పత్రికలవైపు ఎవరైనా వస్తారేమోనని వీణ వాయించడం మానేసి ఎదురు చూస్తున్నట్లుగా వుంది.

గ్రంథాలయానికి వచ్చేవారిలో సాహిత్యం చదివేపాఠకులే లేరు ఇప్పుడు. వాటిని సృజియించే రచయితలు కూడా రాకపోవడం మరీ విచిత్రం?

ఆ వచ్చే ఒకటి అరా రచయితలు ఫలానా పత్రికలో నా ఉత్తరం పడింది చూశారా? అనేవారు కొందరయితే, నలుగురైదుగురు పాల్గొన్న సాహితీ సభలో నాల్గవ వ్యక్తిగా నా ఫొటో పత్రికలో వచ్చిందా అనే బాపతు ఇంకొందరు.

వుంది. ఈ లైబ్రరీ నిశ్శబ్దం పరిమితులు దాటి హృదయమంతా ఉప్పొంగేలా మాట్లాడాలని వుంది. తనకు ఇష్టమైన వర్తమాన సాహిత్యం విషయాలతో పతనమైన సామాజిక విలువల గురించి మాట్లాడుతూ కాలాన్ని కరకరా నమిలేయాలని వుంది.

కానీ ఈ మనుషులేరి?

కాలం అనే వలలో ఒంటరిగా బందీ అయిన తను విశాలమైన సమాజ సముద్రంలో విలాసంగా తిరుగుతూ వారు.

ఆర్థికంగా తనకు ఓ మోస్తరు స్థాయి అయినా వుంటే వాళ్లంతా తనకోసం వచ్చేవారే కానీ, ఎప్పటికీ మారని తన జీవనస్థాయిని ఏనాటికీ మెరుగు పరుచుకోలేనని తనలాంటి అసమర్థునితో కాస్త హోదా కలిగిన ఏ వ్యక్తి తనను రిసీవ్ చేసుకోవడానికి అంతగా ఇష్టపడరు.పైగా నా ఫోన్ నెంబరు ఇస్తున్నాను. ఒక్క రూపాయి కాయిన్ బాక్స్‌లో వేసి మాట్లాడొచ్చు కదా అంటారు.

కాయిన్ బాక్స్‌లో ఏం మాట్లాడతారు? ఏమైనా ముఖ్య సమాచారం తెలియజేసేందుకు, తన లాంటి బాపతుగాళ్లు నీవు బాగున్నావా? నేను బాగున్నాను అనే పరిచయ వాక్యాల్లో వుండగానే ఆ రూపాయి తన పరిమితిని కోల్పోయి నిశ్శబ్దం అయిపోతుంది.

ఆ ఒక్క రూపాయి మధుసూదనంకు భయంకర నిశ్శబ్దం వల్ల జనించిన అలసటను దూరం చేసే అర్ధరూపాయి సిగరెట్‌గానో, ఆలోచనలతో వేడెక్కిపోయిన తన తలకాయను రిఫ్రెష్‌గా మార్చుకునే టీ చుక్కగానో ఉపయోగపడవచ్చుననే దౌర్భాగ్యం! అతనికి వుందని అవతలి వారికేం తెలుసు?

అయినా సరే నేనొక సెల్‌ఫోన్ కొనుక్కోవాలి. నాకూ ఒక నెంబరు అంటూ తగలడితే ఎవరో ఒకరు నాకు ఫోన్ చేసి నా నిశ్శబ్దాన్ని ఛేదిస్తుంటారు అనుకున్నాడు మధుసూదనం. నీకు ఫోన్ వుంటే చేసి పలకరిద్దామంటే నీది నెంబర్ లెస్ ఫోన్ మరి. అని ఈ మధ్య ఒక స్నేహితుడు చేసిన కామెంట్ గుర్తుకొచ్చింది.

నిజమే మరి తన దౌర్భాగ్యం వలన తనతో మాట్లాడుదాం అనుకున్నవారు ఫోన్ చేయడానికైనా తనకంటూ ఒక ఫోన్ ఏడవాలిగా... ఒక సెల్ అంటూ వుంటే నా మిత్రుల ఫోన్ కాల్స్‌తో నాకు సాంత్వన కలుగవచ్చు.

'మన భావాలకు దగ్గరైన వారే స్నేహితులుగా కొనసాగుతుంటారు. వారితో మాట్లాడితేనే మనకు స్వాంతన కలుగుతుంది' అని ఎప్పుడో చదివిన కొటేషన్ గుర్తుకొచ్చింది మధుసూదనానికి.

ఇప్పుడూ అలాంటి స్నేహితులు వున్నా, కలువలేని పరిస్థితులు కొనసాగుతున్నా అందరినీ సులభంగాపలకరించే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చి, ప్రపంచంలోని మనుష్యులంతా గ్లోబల్ ఫ్యామిలీగా మారిపోతున్న ప్రస్తుత తరుణంలో తనింకా ఫోన్ కూడా లేకుండా స్నేహాన్ని కొనసాగించాలనుకోవడంలో అర్థం లేదు. ఈ సారి అప్పు చేసయినా ఒక సెల్‌ఫోన్ కొనేయాలి అనుకుంటూ ఉత్సాహపూరిత ఆలోచనలతో కాలం తెలియకుండా గడిచిపోతున్న మధుసూదనంకు గడియారం పన్నెండు గంటలు కొట్టడంతో లైబ్రరీ మూసేయాలని ఉత్సాహంగా లేచాడు.

★★★

మధుసూదనంకు సెల్‌ఫోన్ కొనాలనే ఉత్సాహం అయితే వుంది కానీ అందుకు కావల్సిన అతి కనీసపు ఆర్థికసౌకర్యం అతనికి ఆ నెలలో లభించనే లేదు. అయినా అతనిలో అదో రకం ఉత్సాహం చోటు చేసుకుంది.

సెల్‌ఫోన్ రేట్ల వివరాలు కనుక్కోవడం, సెల్ ఆఫ్ చేయాలంటే ఏ స్విచ్ నొక్కాలి? ఆన్ చేయాలంటే ఏ స్విచ్ నొక్కాలి అనే చిన్న చిన్న విషయాలు కూడా ఆసక్తిగా గమనించేవాడు. అవతలి వారు సెల్‌ఫోన్ ఉన్నవారు క్యాజువల్‌గా చేసే ఆపరేటింగ్స్‌ను అదేదో అపురూప కార్యంలా చూసేవాడు.

రింగ్‌టోన్ల నుంచి రకరకాల మధురమైన స్వరాలు అతని మనసులో ఏదో ఆనందం కలిగించినట్లు ఫీలయిపోయేవాడు. ఆ తరువాత ఫోన్‌లో మాట్లాడేవారి ముఖాల్లో ద్యోతకమయ్యే ఆనంద సాగరాలను ఆసక్తిగా గమనించేవాడు. రకరకాల పాతపాటల స్వరాలు, జాతీయగీతాల పల్లవులు-వందేమాతరం, సారే జహాసే అచ్చా అనే రింగ్‌టోన్లు, స్వర శబ్దాలు ఏవైనా సరే ఒక అద్భుతం అనుకునే వాడు మధుసూదనం.

గ్రంథాలయంలో ఎవరి దగ్గరైనా సెల్ మ్రోగివారు మాట్లాడడానికి బయటకు వెళుతుంటే వారి వెనకే వెళ్లి ఆ సెల్ వినడమే కాకుండా ఎస్ఎమ్ఎస్‌లు ఎలా చేస్తారు? రింగ్‌టోన్లు ఎలా ఫీడ్ చేసుకోవాలి? అనే విషయాల దగ్గర నుంచి ఫోటోలు తీసే సెల్ ఫోన్‌ల సమాచారం కూడా తెలుసుకుని వారు కార్డు మార్చడం, ఇన్‌కమింగ్ వివరాలు, అవుట్ గోయింగ్‌ల గొడవలు అతనికి అవతలి వారు చెపుతుంటే అపురూపంగా తోచేది.

అలా సెల్‌ఫోన్ వివరాలు సేకరించే ప్రయత్నంలోనే తన చిన్ననాటి స్నేహితుడొకడ్ని కేవలం ఉబలాటంతోనే 'మాఫ్రెండొకడికి ఫోన్ చేయాలి ఒకసారి నీ సెల్ ఇస్తావా?' అని అడిగేడు మధుసూదనం.

వాడు మహా పిసినారి. 'ఈసెల్ నుండి కాల్ చేస్తే కాల్‌కు రెండు రూపాయలు పడిపోతుంది. కాయిన్ బాక్స్ నుంచి చేయ్ రూపాయే అవుతుంది' అంటూ ఒక ఉచిత సలహా ఇచ్చాడు. కనిపించని దౌర్భాగ్యం మార్గంగా ఉచిత సలహాయే ఉపయోగపడుతుంది కదా! అందులో మధుసూదనం రూపాయి కూడా ఖర్చు చేయనివాడిగా

# సింప్లిసిటీ



'సూపర్' సినిమాతో తెలుగు జనాన్ని పలకరించిన ఆయేషాటకియాకి ప్రకృతి అంటే ఎంతో ఇష్టంట. సినిమాల్లో నటించడం తగని మక్కువ అని చెప్పే ఆయేషాటకియా సింపుల్‌గా ఉండడం తన అభిమతం అంటోంది. సెక్సీగా కన్పించడం వారి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుందంటోంది. అప్పగించిన పనిని సమర్థవంతంగా పూర్తిచేయడమే మన కర్తవ్యం అని, జయాపజయాలు పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని చెబుతోంది.